నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023



' పోలీస్ స్టేషన్లో మహిళలకు భరోసా ఇవ్వాలి '

మహబూబ్ నగర్ : పోలీస్ స్టేషన్ కి వచ్చే మహిళలకు న్యాయం జరుగుతోందనే భరోసా ఇవ్వండని మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశించారు. గురువారం మహిళా పోలీస్ స్టేషనును సందర్శించి స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ కు వచ్చిన దరఖాస్తుదారులను నేరుగా కలిసి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తుల స్వీకరించి రిసెప్షన్ రిజిస్టర్ నందు నమోదు చేయసి తదుపరి విచారణ చేసి సంబంధిత దరఖాస్తు దారులకి న్యాయం చేయాలన్నారు. స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయలేదో రెగ్యూలర్ గా తనిఖీ చేయాలన్నారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ నందు వచ్చిన వారికి సరైన న్యాయం చేకూరెలా, వీలైనంత వరకు ఫామిలీస్ కలిసే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి మహేష్ ఉమెన్ పీఎస్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు



దిగుబడి లేక దిగులు

- మామిడి రైతులకు అంతుచిక్కని వైరస్
- దిగుబడి కోసం మామిడి రైతు ఎదురుచూపు
- మామిడి సాగులో వంద శాతం కౌలు రైతులే
- కానరాని పూత కాత
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70 వేల ఎకరాలు
- మామిడి తోటలకు అంతుచిక్కని వైరస్
- ఎకరాకు లక్షన్నరకు పైగ పెట్టుబడి
- ఆందోళనలో కౌలు రైతులు

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ రంగం కష్టాల్లో కూనరిల్లు తోంది. సాధారణ సాగుతో పాటు ఉద్యానవనాలపై అంతుచిక్కని వైరస్‌తో దిగుబడులు తక్కుతున్నాయి. ముఖ్యంగా మామిడి సాగులో 100 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. ఎకరాకు లక్షన్నరకు పైగా పెట్టుబడి పెట్టారు. కాతఉన్నా లేకున్నా భూస్వాములు కౌలును వదులుకోరు. మామిడి సాగులో కొల్లాపూర్ ప్రాంతం పెట్టింది పేరు. ఈసారి ఈ ప్రాంతంలో 5 శాతమైనా చెట్లకు పూత కాత లేదు. దీంతో కౌలు రైతులు భార్యల మెడలో ఉన్న మంగళసుత్రాన్ని యాన్ని తాకట్టు పెట్టి కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు. కొల్లాపూర్ బేనిషాన్‌కు మంచి పేరుంది. ఇక్కడి బేనిషాన్‌కు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. మూడేండ్లుగా మామిడి సాగు తీరని నష్టాల్లో ఉంది. గత ఏడాది 50 శాతం కాత వస్తే...ఈసారి 5 శాతమైనా కాయలేదని రైతులు అవేదన వ్యక్తం చేశారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 75 వేల ఎకరాలతో రైతులు సాగు చేస్తున్నారు.కొల్లాపూర్ నియోజకవర్గం వీపనగండ్లలోనే 1500 ఎకరాలలో మామిడి తోటలున్నాయి. ప్రతి ఇంటికీ తోట ఉంది. ముఖ్యంగా కల్వరాల, గోవర్ధనగిరి, మామిడి తోటలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఇంకా కాతకు రాని తోటలు మరో 20 వేల ఎకరాలున్నాయి.కౌలు రైతులు రూ.12వందల కోట్లు పెట్టుబడి పెట్టారు. మామిడి తోటలను పరిశీలిస్తే.. పెట్టుబడిలో 5 శాతమైనా దిగుబడి వచ్చే అవకాశాలేవు. కౌలు రైతులు ఒకే సారి ఐదు,ఆరు సంవత్సరాలకు కౌలు చెల్లిస్తారు.ఒకేసారి కౌలు చెల్లించాల్సి ఉంది. ఐదేండ్లలో ఏ ఒక ఏడాది మామిడి దిగుబడి రాకపోయినా... భూస్వామికి సంబంధం లేదు. గత మూడేండ్లుగా దిగుబడి లేక మామిడి సాగు చేసే కౌలు రైతులు అప్పుల్లో కూరుకుపోయి భార్య మెడలో ఉన్న మంగళీయాన్ని తాకట్టు పెట్టే పరిస్థితులున్నాయి.

బేనిషాన్... పరేశాన్

జిల్లాలో ఎక్కువగా బేనిషాన్ తోటలు ఉన్నాయి.వీటితో పాటు మల్లిక,తోతాపరి, మల్గుబ్బ, దసేరి, హిమాయత్ రసాలు వంటివి అధికంగా ఉంటాయి.వీటిలో ఎక్కువగా బేనిషాన్ ఉంటుంది. బేనిషాన్ పండ్లకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. విదేశాలకు సైతం ఎగుమతి ఉంటుంది. లక్షల టన్నుల దిగుమతి ఉండటంతో కొల్లాపూర్ పట్టణంలో స్టోరేజీ పాయింట్‌ను మంజూరు చేశారు. కొల్లాపూర్ మామిడిపై ఉద్యాన వనశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాల్సింది. ముఖ్యంగా తోటలు పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రతల విషయంలో ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు తగిన సలహాలు సూచనలు ఇవాల్సి ఉందని రైతు సంఘాల నాయకులు తెలిపారు.



నిండా మునిగాం

10ఏండ్ల నుంచి మామిడి తోటలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. ఎకరాకు లక్షన్నర కౌలు చెల్లించాను. ఇప్పుడు తోటలో పది క్వింటాళ్ల కాయలైనా లేవు. కౌలు చెల్లించాలని భూస్వాములు ఒత్తడి తెస్తున్నారు. ప్రభుత్వం ఉద్యాన వన రైతులను ఆదుకోవాలి.

నక్క శేషయ్య, వీపనగండ్ల

మామిడి తోటలను నమ్ముకొని నష్టపోయాం.

ఆరు ఎకరాలలో మామిడి తోటలు వేశాను. ఏటా కౌలుకు ఇచ్చేవాళ్లం.ఈసారి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయాం. ముఖ్యంగా పకృతిలో వచ్చిన మార్పులే వంటలకు నష్టానికి కారణం అయ్యింది. ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి. లేనిచో నష్టాల పాలవుతాం.

బోయ బాలయ్య, వీపనగండ్ల



అధిక ఉష్ణోగ్రతలే కారణం

ముఖ్యంగా మొదట పూత దశలో అధిక ఉష్ణోగ్రతలే పూత రాకపోవడానికి కారణంగా చెప్పవచ్చు.అదే సమయంలో నల్లతామర వచ్చింది. దీంతో పూత రాలేదు. వచ్చిన పూత నిల్వలేదు. రైతుల విచ్చల విడిగా మందుల పిచికారి చేయడం వల్ల పూత రాలిపోయింది. రైతులు ఉద్యాన వన శాఖ అధికారుల సలహాలు సూచనాలు తీసుకోవాలని కోరుతున్నాం.

డీడీ ఉద్యాన వనం, నాగర్‌కర్నూల్ జిల్లా

ఉపాధ్యాయుల గొంతుకను మండలికి పంపండి

- యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ప్రశ్నించే గొంతుక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిట్ట పాపన్న గారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఉన్నత పాఠశాలలోని పండిత, వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టుల ఉన్నతీకరణ ప్రక్రియ పూర్తిచేసి,తక్షణమే పదోన్నతులు కల్పించాలని మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. నన్ను మండలికి పంపిస్తే ఉపాధ్యాయుల గొంతుకగా విద్యారంగా అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని వారు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో తన వాణిని వినిపిస్తానని, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పోరాటం కొనసాగిస్తానన్నారు.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అభ్యర్థిగా మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి కె రవికుమార్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కిష్టయ్య, జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్ జిల్లా నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్ ఆర్య, మండల నాయకులు రాధమ్మ, సవిత, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి '

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అర్హులైన జర్నలిస్టులు అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్రిడేషన్ కమిటీ సభ్యులు, తెలుగు సత్తా ఎడిటర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ కలెక్టర్ కు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్య లపై కలెక్టర్ కు వివరించామన్నారు. జిల్లా లో ఇతరత్రా కారణాల చేత రెండవ అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించ లేదన్నారు. అర్హులైన జర్నలిస్టులకు రెండవ అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని. నిరుపేద జర్నలిస్ట్ లకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలనీ కోరారు. కరోనా నుండి జర్నలిస్టులు అద్దె ఇంట్లో ఉండి కిరాయి కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అట్లాగే 523 సర్వే నెంబర్ లో పట్టాలు వాపసు తీసుకొని దివిటీ పల్లిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇంతవరకు ఇండ్లు ఇవ్వలేదని వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరమన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారని 523లో సర్వేలో పట్టాలు కోల్పోయిన జర్నలిస్టుల లిస్టు ఇవ్వాలని వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వర్ రావు ,జిల్లా కోశాధికారి ఎం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహులు, కోశాధికారి వేణుగోపాల్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు సుకుమార్, శామ్యూల్ సుందర్ చారి, రామ్మోహన్, నరసింహులు, అబ్బాస్, ఆనంద్,బాలు,సంధ్య,ప్రదీప్ పాల్గొన్నారు.

న్యూడ్ గ్యాంగ్ నిందితుల రిమాండ్

- మహిళల ఫోటోలతో వ్యాపారం
- ఒకరు పరారీలో..



జడ్చర్ల : ఒంటరిగా ఉండే ఆడవాళ్లను టార్గెట్ చేసుకొని వాళ్లకు డబ్బులు పూజల పేరుతో లొంగ తీసుకొని నగ్న ఫోటోలు తీస్తున్న ఓ గ్యాంగ్ నిందితులను గురువారం జడ్చర్ల పోలీసులు రిమాండ్ కు తరలించారు. సీఐ రమేష్ బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... వనపర్తి జిల్లాకు చెందిన జనలుద్దిన్ నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన రాములు జడ్చర్ల పట్టణానికి చెందిన శంకర్, కూకట్‌పల్లికి చెందిన రామ్ లాల్ నాయక్ తిరుపతి అనే మరో వ్యక్తితో కలిసి ఐదు మంది ఓ గ్యాంగ్ గా ఏర్పడి గ్రామాలల్లో తిరుగుతూ ఒంటరి మహిళలను వితంతువులను టార్గెట్గా చేసుకొని వాళ్లకు హైదరాబాద్లో తమ గురువు ఉన్నాడని ఆయనకు మీ ఫోటోలను పంపిస్తే పూజలు చేసి కోటి రూపాయలు మీ పైన కురిపిస్తాడని నమ్మ పలుకుతారు. ఇక్కడి నుంచి అసలు కథ మొదలు పెడతారు. మొదటగా మహిళల యొక్క పొడవు వయసు వివరాలు తీసుకొని తిరుపతి అనే వ్యక్తికి పంపిస్తారు. వారం రోజుల తర్వాత తిరుపతి నుంచి మరో సందేశం అందుకొని ఆ మహిళలను బట్టలు లేకుండా నగ్నంగా విడివిడి భాగాలుగా ఫోటోలు తీస్తూ వాట్సాప్‌లో చేరవేస్తారు. తిరుపతి చెప్పన్న గురువు సూచించిన తర్వాత వీళ్ళకి పిలిపిస్తారని సదర్ మహిళలను వీళ్ళు అక్కడికి తీసుకెళ్లి పూజల పేరుతో లోపర్చుకుంటారని పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలో ఈనెల 22వ తేదీన పాత బజార్ చెందిన ఒక మహిళను ఫోటోలు తీస్తుండగా స్థానికులు జనాలొద్దీన్ పట్టుకొని దేహశుద్ధి చేసి తమకు ఫిర్యాదు చేయడంతో నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా జడ్చర్ల చెందిన శంకర్ తిమ్మాజిపేట మండలం చెందిన రాములు, కూకట్‌పల్లికి చెందిన రామ్ లాల్ నాయక్ పేరుతోపాటు తిరుపతి పేరు కూడా చెప్పాడంతో గాలింపు చర్యలు చేపట్టగా ముగ్గురు నిందితులు దొరికారని వీళ్ళందరికీ సందేశాలు పంపుతున్న తిరుపతి దొరకలేదని అతను తప్పించు కున్నాడని త్వరలోనే పట్టుకొని కేసు పూర్వపరాలను వివరిస్తామని తెలిపారు.విలేకరుల సమావేశంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



ఘనంగా విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ- బాలానగర్

బాలనగర్ మండల పరిధిలోనిహేమాజీపూర్ గ్రామంలో గురువారం శివాలయంలో జరిగిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠపనను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కమల, జీసీసీ చైర్మన్ వాల్యానాయక్ ప్రారంభించారు. పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో హనుమాన్ దేవాలయం తప్పనిసరిగా ఉండాలని హనుమంతుడు గ్రామాన్ని కాపాడుతాడని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఎంపీటీసీ సభ్యులు వెంకట్రామ్ నాయక్,గ్రామఇంచార్జిసర్పంచ్,నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై డీఈవో ఆగ్రహం

- నంచర్ల ప్రాథమిక పాఠశాలలో 130 మంది విద్యార్థులుంటే 193 మంది విద్యార్థులు ఉన్నట్లు చూపించడం ఏందని ప్రశ్న
- మిగతా 63 మంది విద్యార్థులు ఎందుకు రావడం లేదు



నవతెలంగాణ - మహమ్మదాబాద్

నంచర్ల ప్రాథమిక పాఠశాలలో 130 మంది విద్యార్థులు ఉంటే 193 మంది విద్యార్థులు ఎలా చూపిస్తారని నంచర్ల ప్రాథమిక పాఠశాల హెచ్ఎంపై, ఉపాధ్యాయులపై డీఈఓ యాదయ్య మండిపడ్డారు. గురువారం మండల పరిధిలోని నంచర్ల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు 130 మంది విద్యార్థులు ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా సుమారు 20, 30 మంది విద్యార్థులు పాఠశాలకు రాకున్నా రిజిస్టర్లో పేర్లు ఎందుకు చూపిస్తున్నారు. వారు ఈపాఠశాలలో కాకుండా ఎక్కడైనా చదువుతున్నార వారు ఎక్కడికి వెళ్లారు సమాచారం తెప్పించుకోకపోవడం డీఈఓ మండిపడ్డారు. వారి వివరాలను తెప్పించుకోవాలని సూచించారు. విద్యార్థులు లేకున్నా ఎక్కువ సంఖ్య చూపించి చర్యలు తప్పవు అని హెచ్చరించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వాహించకుండా ఉపాధ్యాయుల సమన్వయంతో పని చేసే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అని అన్నారు. అంతకు ముందు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థులను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఇటు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. డీఈఓ వెంట ఎంఈఓ వెంకటయ్య ఉన్నారు.

శంకర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయిపల్లి సర్పంచ్ ఇప్పనూరు శంకర్ మోకాళ్ళ నొప్పుల నొప్పుల చికిత్స చేసుకున్నారు. గురువారం పెద్దాయిపల్లి వద్ద శంకర్ ఇంటి వద్ద వెళ్లి పరమర్శించారు. రెండు కాళ్ళకు సర్జరీ చేసుకున్న అనంతరం ఎదురైన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత డాక్టర్లు చెప్పినా విధంగా నడుచుకొని, త్వరగా కొలుకోవాలని కోరారు.ప్రజలకు సేవ చేయాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్, సర్పంచ్ రమేష్, జడ్చర్ల కౌన్సిలర్, యువ నాయకుడు బబ్లీ పాల్గొన్నారు.

అడ్డాకుల మండల కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అడ్డాకుల మండలంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీస్ ఆకస్మికంగా కలెక్టర్ జి.రవినాయక్ తనిఖీ ప్రభుత్వ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులకు సూచనలు జారీ చేశారు. గురువారం ముందుగా అడ్డాకుల తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ప్రక్రియను సంబంధిత విభాగానికి వెళ్లి కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పరిశీలిస్తూ ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? ఎన్ని పెండింగ్ ఉన్నాయని? తహసిల్దార్ కిషన్‌తో అడిగి తెలుసు కున్నారు. కాగా 46 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసిల్దార్ తెలుపగా,అందుకు గల కారణా లను కలెక్టర్ అడిగారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం లబ్దిదారులు రానరున పెండింగ్ ఉన్నాయని తహసిల్దార్ కిషన్ జిల్లా కలెక్టర్ కు బదులిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలోని అన్ని గదులను తిరిగి పరిశీలించారు. కార్యాలయంలోనే ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ తో జిల్లా కలెక్టర్ తో శాంతిభద్రతలపై, అదేవిధంగా జాతీయ రహదారి అడ్డాకుల మండల కేంద్రంపై మీదుగా వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్ అపర్ణతో మాట్లాడుతూ, ల్యాబ్ టెస్టింగ్, కంటి వెలుగు శిబిరాల నిర్వహణ, మందుల అందుబాటు,తదితర అంశాలను గురించి అడిగారు. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలోని అన్ని గదులను పరిశీలించిన అనంతరం ఎంపీడీవో మంజులతో కార్యాలయ నిర్వహణ ,ఫైళ్ల నిర్వహణ గురించి అడిగారు పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని, పల్లె ప్రకృతి వనంలోని చెట్లన్నీటికి క్రమం తప్పకుండా నీరు పెట్టాలని చెప్పారు .

ఆదానిది దేశంలో పెద్ద స్కాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి
- జాయింట్ పార్లమెంట్ కమిటీచే విచారణ జరపాలి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గౌతమ్ ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీలు దేశంలో అతిపెద్ద స్కాం చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2014 ముందు ఎవరికి తెలవని ఆదాని 8 సంవత్సరాల లోని ప్రపంచంలో 3వ స్థానం ఎలా సంపాదిస్తారని వారు ప్రశ్నించారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన అతను 2002 ఏడాదిలో ఒక చిన్న వ్యాపారం ప్రారంభించి మోదీ సహకారంతో ప్రభుత్వ రంగ సంస్థలను కొల్లగొట్టి కోటీశ్వరులకే కోటీశ్వరుడు అయ్యాడని వారు గుర్తు చేశారు. పేదల సొమ్ము రూపాయి రూపాయి దాచి పెట్టుకున్న ఎల్ఐసీ, ఎస్‌బీఐ లాంటి ప్రభుత్వ రంగాలను నేడు మోదీ ప్రభుత్వం ఆదానికి అప్పజెప్పిందని ఆరోపించారు. మోడీ 2014 ఢిల్లీలో భారత ప్రధాని కావడంతో దేశ సంపదను దోచుకోవడానికి ఆదానీ రంగ ప్రవేశం చేశాడని వారు తెలిపారు. నేడు ఆదానీ చేతుల్లో ప్రభుత్వ రంగ సంస్థలైన 13 పోర్టులు, ఎయిర్‌పోర్టులు,ప్రభుత్వం అక్రమమైన మార్గాలలో అతనికి అప్పజెప్పిందని వారు అన్నారు. ఆ దాన్ని నిజస్వరూపాన్ని ఇండియన్ బర్గ్ ప్రశ్నల రూపంలో బయట పెడితే ప్రభుత్వం ఎదురుదాడికి దిగిందన్నారు. మోడీ ఒత్తిడితోనే ఎల్ఐసి ,ఇతర ప్రయివేట్ సంస్థలు 83 వేల కోట్ల పేర్లను ఆదానికి కంపెనీలో పెట్టుబడిగా పెట్టారని వారు తెలిపారు. ఒక్కసారిగా జీరో దందా బయటపడి ఆదానికి కంపెనీలు పతనం అయ్యాయని వారు తెలిపారు. నేడు దేశంలో 60 వేల కోట్ల ప్రజల సొమ్ముకు ప్రమాదం ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఆదాని అక్రమ దందలపై పార్లమెంట్ జాయింట్ కమిటీ వేసి విచారణ జరిపి ప్రజలకు నిజానిజాలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, పాల్గొన్నారు.

భరత్ వర్సెస్ గువ్వల..

- అచ్చంపేటలో వేడెక్కిన రాజకీయం







నవతెలంగాణ- అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి అచ్చంపేటలో తీవ్ర విభేదాలు చోటు చేసుకుంటున్నాయి. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు కుమారుడు కల్వకుర్తి జడ్పీటీసీ భరత్ ప్రసాద్, అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజుల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గు మనె రీతిలో రాజకీయ రణరంగం నడుస్తుంది. నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్‌గా భరత్ ప్రసాద్‌కు అవకాశం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అడ్డుకున్నాడని భరత్ ప్రసాద్ పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆరోపించారు. ఏక్కడ పోగొట్టుకున్నామో....! అక్కడనే సాధించుకుంటామని ధీమాతో భరత్ ప్రసాద్ అచ్చంపేటలో కార్యక్రమాలు చేస్తున్నాడు. మంచి,చెడు కార్యక్రమాలకు హాజరైతున్నారు. నల్లమల్లలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.. జీర్ణించుకోలేని గువ్వల బాలరాజు వర్గీయులు ఆదివారం రాత్రి తొలగించారని ఇది ముమ్మాటికి గువ్వల బాలరాజు అనుచరులు చేసిన పని అంటూ సోషల్ మీడియాలో భరత్ ప్రసాద్ వర్గం వారు పోస్టులు పెడుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భరత్ ప్రసాద్ అచ్చంపేట అభ్యర్థిగా బరిలో ఉంటారని ప్రచారం ముమ్మారంగా జరుగుతున్న సందర్భంలో ఈ ఫ్లెక్సీ రాజకీయ వెడికి వేదిక అయింది. ఏది ఏమైందికి అచ్చంపేటలో భారత రాష్ట్ర సమితిలో వర్గపోరు తీవ్రంగా నడుస్తుంది. భరత్ అంటే గువ్వల కు భయం పట్టుకుందని అందుకే జడ్పీ చైర్మన్ కాకుండా అధికారాన్ని అడ్డు పెట్టుకొని అడ్డుకున్నాడని, మళ్ళి ఇప్పుడు పట్టణంలో ఫ్లెక్సీ లు పెడితే జీర్ణించుకోలేకపోతున్నాడని ఎంపి రాములు వర్గం వారు ఆరోపిస్తున్నారు..



ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలి

పెబ్బేరు : జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్స్, కస్తూర్బా గాంధీ స్కూల్స్ లోని విద్యార్థులకు వారంలోపు ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని వైద్య ఆరోగ్యశాఖా జిల్లా అధికారి రవిశంకర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు.. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని మహత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థినులకు నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి సంద ర్శించి మాట్లా డారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేయా లన్నారు. అలాగే వారికి టీ హబ్ ద్వారా రక్త నమూనాలు సేకరించి, ఆరోగ్యం,పరిశుభ్రతపై వివరించాలని ఆర్‌బీఎస్ కే డాక్టర్ శ్వేతాకు సూచి ంచారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఫార్మసి స్ట్ అనురాధ, ఏఎస్ఎంలు లావణ్య, ప్రశాంతి, కళాశాల ప్రిన్సిపాల్ అను కరణ, స్వర్ణలత, ఆశా కార్యకర్తలు సువర్ణ, జ్యోతి పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ



ఆత్మకూర్ : పట్టణంలోని బీసీ కాలనీలో ఆరో వార్డులో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాన్ని వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిబి రంలో వైద్య సిబ్బంది ఎలా నిర్వహిస్తున్నారు.. తదితర విష యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇచ్చిన కా ర్డులు,అద్దాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ రమేష్, వార్డు కౌన్సిలర్ యాదమ్మ, రామకృష్ణ, ఆర్ఏస్. మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, వైద్య సిబ్బంది సామ్రాజ్యలక్ష్మి , కంటి వైద్యులు , ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రప్రభుత్వం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ , జిల్లా అధ్యక్షులు ఎండీ జబ్బార్



వనపర్తి రూరల్ : కేంద్రప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ పేదప్రజల నడ్డివిరుస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ , జిల్లా అధ్యక్షులు ఎండీ జబ్బార్ అన్నారు. గురువారం దేశంలో పేదప్రజలపై మోపుతున్న ఆర్థికభారానికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో ప్లకార్డులతో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ , జిల్లా అధ్యక్షులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలపై భారం మోపుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభు త్వం మతోన్మాదాన్ని పోషిస్తూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తు న్నారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలుఇచ్చి ప్రభుత్వ రంగాన్ని కుదేలు చేస్తున్నారన్నారు. ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వం ఎక్కువ మందికి అవకాశాలు కల్పించా లన్నారు. ఉచితంగా ఐదు కేజీల సబ్సిడీ బియ్యం స్కీంను తిరిగి పునరుద్ధరించాలని, ఉపాధి హామీ పథకానికి కేటా యింపులు పెంచి, కూలి రేట్లు పెంచాలన్నారు.కేంద్ర బడ్జెట్లో ఉపాధి పథకానికి తూట్లు పొడిచారని ఆవేదన వ్యక్తం చే శారు. ఆహారం, మందులపై జీఎస్టీని రద్దుచేయా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను పెద్ద ఎత్తున ఏకం చేసి దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గం సభ్యులు పుట్ట ఆంజనేయులు, డీ. బాల్ రెడ్డి , మేకల ఆంజనేయులు, డీ.కురుమయ్య, రమేష్ ,ఎం రా ములు ,జిల్లా కమిటీ సభ్యులు, టౌన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లాలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని డీఐఈఓ జాకీర్ హుస్సేన్ తెలిపారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పెద్దమ్మందడికి డీఈసీ మెంబర్ ప్రకాశం శెట్టి స్క్వాడ్‌గా కవితలు పరిశీలించారు. ఉదయం జరుగుతున్న పరీక్షలకు 807 మందికి గాను 773 మంది హాజరుకాగా 34 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం జరుగుతున్న పరీక్షలకు 478 మందికి గాను 455 మంది హాజ రుకాగా 23 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

వాహనాలకు వేలం

ఆత్మకూర్ : ఈ నెల 25న శనివారం ఆత్మకూరు పట్టణంలోని స్టేషన్ రోడ్డులోని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక కారు, నాలుగు ద్విచక్ర వాహ నాలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు శనివారం ఉదయం 10 గంటలకు స్టేషన్‌కు వచ్చి ఐదువేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. ఒకవేళ వేలంలో వాహనాలు దక్కనిచో డబ్బులు తిరిగి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురువారం మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ వంశీకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు , సలహాలు,సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ,ఏఎన్ఎం ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ చైర్పర్సన్



పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. గురువారం పురపాలక కేంద్రంలోని ఏడో వార్డులో కౌన్సిలర్ ఎల్ల స్వామి తో కలిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు.. కంటివెలుగును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్-పర్సన్ మాట్లాడుతూ 7 వ వార్డు శాలివాహన భవనం దగ్గర నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని కాలనీ ప్రజలు వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో 7 వ వార్డ్ కౌన్సిలర్ ఎల్లస్వామి, 5వ వార్డ్ కౌన్సిలర్ గోపిబాబు, కో-ఆప్షన్ సభ్యుడు ముత్తు,పట్టణ నాయకులు వెంకట్రాములు, మేకల ఎల్లయ్య, సత్యనారాయణ పరుశురాం, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని గురువారం ఆరేపల్లి ,కత్తేపల్లి గ్రామాలలో గొర్రెలు,మేకలకు నటలనివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే శ్రీనివాసులు, డాక్టర్ కే రమేష్, జే వీవో నిర్మల, వీ ఏ ఇంద్రజ , సిరాజుద్దీన్,మహిమూద్,ఓ.ఏస్.లు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

ప్లీనరీకి తరలిన కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు : ఆత్మకూర్, అమరచింత మండలంలోని కాంగ్రెస్ నాయకులు చత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశాలకు బయలుదేరినట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి కేశం నాగరాజు గౌడ్ తెలిపారు. ప్లీనరీకి తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రధాన కార్యదర్శి, అయూబ్ ఖాన్, యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, మక్తల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు, ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్, అమర చింట్ పట్టణ అధ్యక్షులు అరుణ్‌కుమార్,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీని వాసులు, అమరచింత మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాం కు మార్, తదితరులు ఉన్నారు.



ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్



నవ తెలంగాణ - కొత్తకోట

మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి రోజుకు కూలి రూ.600ల చొప్పున చెల్లించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కోరారు. గురువారం కొత్తకోట మండలంలోని కానయపల్లి శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీల స మస్యలనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు టెంటు, నీళ్ళు, మెడికల్ కిట్టు పని ప్రదేశంలో ఉంచాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమని అన్నారు. వెంటనే కూలీలకు టెంటు సౌకర్యం మంచినీటి ఏర్పాట్లు పనిముట్ల ఇవ్వాలని గడ్డపారకు మొలలు చేయించే దానికి కూడా డబ్బు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, కూలీలు చంద్రమ్మ, రాయలమ్మ, కృష్ణమ్మ, శివలీల, యశోద, కృష్ణవేణి,రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి

- నాగర్ కర్నూల్ జిల్లా సీడబ్ల్యూసీ చైర్మన్ లక్ష్మణరావ్



నవతెలంగాణ - చిన్నంబావి

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని శ్రామిక వికాస కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్, నాగర్ కర్నూల్ జిల్లా సీడబ్ల్యూసీ చైర్మన్ లక్ష్మణరావ్ అ న్నారు. గురువారం శ్రామిక వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దగడపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చండి శాస్త్రీయ సాంకేతిక విద్యను ప్రోత్సహించండి అనే కార్యక్రమం లింగ స్వా మి జానపద కళాబృందంచే అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక వికాస కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్, నాగర్ కర్నూల్ జిల్లా సీడ బ్ల్యూసీ చైర్మన్ మాట్లాడుతూ విద్యతోనే దేశం, కుటు ంబం అభివృద్ధి చెందుతుందన్నారు.బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడం సామాజిక బాధ్యత అ న్నారు. శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో బడిబయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం, బాల్య వివా హాలను నియంత్రించడం, బాలల హక్కులకు భం గం కలగకుండా చూసే బాధ్యత మన అందరిపై ఉందని సూచించారు.బాలలకు నాణ్యమైన విద్యను అందిం చడానికి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయ డానికి అవసరమైనవనరులను సమకూర్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతుగంటి సువర్ణ కురుమయ్య, ఉపసర్పంచ్ గంగాధర్ ,శ్రామిక వికాస కేంద్రంప్రాజెక్ట్ కోఆర్డి నేటర్ తిరుపాలు, మం డల కోఆర్డినేటర్ మీసాల మహేష్, ఎస్ఎంసీ చైర్మన్ రామస్వామి,శంకర్,సుమతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడిని తీర్చాలి : జెడ్పీటీసీ



నవతెలంగాణ - పెద్దమందడి

పెద్దమందడి మండలంలో వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దమందడి మండలకేంద్రంలోని మండల సర్వసభ్య సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరి ంచాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. గ్రామాలలో రైతులకు విద్యుత్ స్తంభాలు, లోఓల్టేజి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. మన ఊరు మన బడి కార్యక మంలో పాఠశాల అభివృద్ధికి అవసరమైన సదుపా యలు కల్పించాలని అన్నారు.మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమ స్యలు అధికారులు ప్రజాప్రతినిధులకు దృష్టి తీసుకు రావాలని అన్నారు. అభివృద్ధి విషయంలో సర్పంచు లకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు జగదీ శ్వర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు రాజ ప్రకాశ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపీడీవో అఫ్జల్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకీసేవ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పరమేశ్వరస్వామి జాతర సందర్భంగా గురువారం పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వ రస్వామి దేవాలయం నుంచి బయలుదేరి రహదా రిలో నందికోలుతో జాతర మైదానం వరకు చేరు కున్నారు. జాతర మైదానం వద్ద రథాన్ని లాగి, బాణ సంచా కాల్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌గాయత్రి రవికుమార్ విజయభాస్కర్ రెడ్డి మం డల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు ,మున్సిపల్ కకౌన్సిలర్లు పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



అన్నంలో గాజుముక్కలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట వద్ద గల ఎస్సీ కళాశాల హాస్టల్లో వడ్డించిన అన్నంలో గురువారం గాజు ముక్కలు వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. దీనికి గల కారణంపై ప్రశ్నించగా హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్ కారణంగా ఈ విధంగా జరిగిందని విద్యార్థులు తెలిపారు. వర్కర్‌ను అడుగగా ఉడుకుతున్న అన్నాన్ని కలుపుతూ గరిటెను గిన్నెపై కొట్టగా గాజు పగిలిందని తెలిపారు. పగిలిన గాజుముక్కలు ఇద్దరు విద్యార్థులకు వచ్చాయని పీజీ చదువుతున్న లక్ష్మీ ప్రసన్నకు కనిపించా యని తెలిపారు. ఆమెను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించినట్లు వార్డెన్ విద్యావతి తెలిపారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ ఆరోవార్డులో కంటివెలుగు గురువారం ప్రారంభమైనది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ ,వార్డు కౌన్సిలర్ యాదమ్మ, ఆరోగ్య సిబ్బంది సామ్రాజ్యలక్ష్మి , పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వాసవీక్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరంపల్లి నవీన్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి తాండూర్ పవన్ కుమార్, కోశాధికారి ఎలిసెట్టి రామ్మోహన్ , ఉపాధ్యక్షులు పులిమామిడి రాజేష్, కౌకుంట్ల యశ్వంత్ , ఎలిసెట్టి శశిధర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ,కల్వ గురు ప్రసాద్, ప్రొద్దుటూరు శ్రీకాంత్, కాపర్తి రామకృష్ణ, వేముల అదుర్స్ ,ఏపూరి శివకుమార్, సంయుక్త కార్యదర్శిగా వంగ రాఘవేందర్ , చిగుళ్లపల్లి మణిదీప్ ,పెండ్యాల గోపాలకృష్ణ ,కొండ నరేష్, కార్యవర్గ సభ్యులుగా వంగా వినోద్ ,కల్వ అనిల్, కొండ మహేష్ , కార్తీక్ ,ఏర్పుల రవికుమార్ ,కల్వ ఆనంద్, పెండ్యాల ప్రదీప్ కుమార్‌లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా వై విజయకుమార్ ,పీ రమేష్ శెట్టి, ఎస్ నరేష్ ,కే గోపాల్ ,కే సత్యనారాయణ, కే శ్రీధర్, టీ. విజయ్ కుమార్, టీ. కిషోర్, కల్వ రాఘవేందర్‌లను ఎన్నుకున్నారు.

వనితా క్లబ్ కార్యవర్గం

వనితా క్లబ్ అధ్యక్షురాలిగా సూరంపల్లి వీణశ్రీ, ప్రధాన కార్యదర్శిగా రాముని అర్చన ., కోశాధికారిగా పీ. సుమశ్రీ, ఉపాధ్యక్షులుగా పులిపాటి సుధారాణి ,బీ భార్గవి , ఎస్ లావణ్య, కె సుమనలు ఎన్నికయ్యారు. ఆర్గనైజ్ సెక్రెటరీ., శిల్ప ,వై లక్ష్మీ గాయత్రి,వై. పల్లవి, టీ భార్గవి , మౌనిక , ఎస్ వనజ, రాజలక్ష్మి. కే అనురాధ. టి స్వప్న పీ. సంగీత, కే పల్లవి, కే అరుణ, సలహాదారులుగా వై పద్మావతి, కే అనురాధ, ఎస్ రాజలక్ష్మి , టీవీ ఉమాదేవి, జీ వనజ, కే సంధ్య రాణిలను ఎన్నుకున్నారు.

నేడు ఆలయంలో హోమం



వనపర్తిరూరల్ : జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం తోర ణా పూజ నిత్య హోమం నిర్వహి స్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. అదేవిధంగా సుదర్శన నరసింహ హోమం , పూర్ణాహుతి నిర్వ హించనున్నట్లు పేర్కొ న్నారు.సాయంత్రం నిత్య హోమం స్వామివారి ఎదు ర్కోలు ఉత్సవం శ్రీలక్ష్మి కుంకుమార్చన, డోలో త్సవం నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులకు మధ్యాహ్నం, రాత్రి వేళలో అన్న ప్రసాద విత రణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. ఈఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గుడి చైర్మన్ అయ్యలూరి రఘు నాథం కోరారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు అగ్ని ప్రతిష్ట హెూమశాలలో నిత్య హోమం విశేషంగా నిర్వహించినట్లు తెలిపారు.



హజ్ యాత్రికులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

• జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్



నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లానుంచి ఈ ఏడాది హజ్‌యాత్రకు వెళ్లదలచిన యాత్రికులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ కోరారు. గురువారం జిల్లాహజ్ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆఫ్ లైన్‌లో కాకుండా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. 2023 హజ్ యాత్రకోసం ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 10 వరకు చేసుకోవాలన్నారు. పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డ్, పాన్‌కార్డ్, రెండుడోసులు కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్న సర్టిఫికెట్లు జతపరచాల్సి ఉంటుందన్నారు. నాగర్‌కర్నూల్‌లోని హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హజ్‌సొసైటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ హఖ్, కార్యదర్శి అలహాజ్ ఇబ్రహీం, సయ్యద్ అజీముద్దీన్, అబ్దుల్ హమీద్, నయీమ్‌ఖాన్, ఎజాస్, సలీం, తాహెర్‌లతోపాటు ప్రచార కార్యదర్శి నూరుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జూపల్లి



నవ తెలంగాణ- పెద్ద కొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన కృష్ణయ్య ఆహ్వానం మేరకు గురువారం శివ శంకర్, భవానీల వివాహానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు ఎంపీటీసీరవికుమార్, సర్పంచులు సత్యం, రాధా బాలస్వామి, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, నాగేష్, బాలింగాచారి, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా మంత్రాలమ్మ సీడే ఉత్సవాలు



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని జనంపల్లి శివారులోని మంత్రాలమ్మ సిడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించార. సీడే ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పూజలు నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ రెడ్డి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ- వంగూరు

మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు భీమమ్మ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముందుగా మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ సమ గత సమావేశం నుంచి నేటివరకు మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కరుగా వచ్చి వివరించాలని మండల అధికారులను ఆదేశించారు. ముందుగా రంగపూర్‌తండా సర్పంచ్ తార మాట్లాడుతూ.. రంగపూర్ తండా పంచాయతీపరిధిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని సభదృష్టికి తీసుకొచ్చిన వెంటనే ఎంపీపీ భీమమ్మ స్పందించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో మాట్లాడి రంగపూర్ తండా పంచాయతీలో రెండు రోజుల్లో మిషన్ భగీరథ ద్వారా నీటి వసతి కల్పించాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా రాబోయే ఎండాకాలంలో మండలంలోని ప్రజలకు ఎలాంటి నీటిఎద్దడి లేకుండా చూడాలని ఆమె అధికారులకు సూచించారు. అనంతరం మండల విద్యాధికారి శంకర్‌నాయక్ మా ట్లాడుతూ.. మండలంలో మన ఊరు-మనబడిలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధు లు మంజూరు చేస్తుందని సభదృష్టికి తీసుకొచ్చి ఈ విషయంలో సర్పంచులందరూ తమ తమ గ్రామ పంచాయతీలో పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పీఆర్ ఏఈ మణిపాల్‌నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని 18 పంచాయతీలకు నూతనంగా జీపీ బిల్డింగ్ ఫంక్షన్ అయ్యాయని తెలిపారు. సర్పంచులు నూతన పంచాయతీలను పూర్తి చేసు కోవాలని ఆయన సూచించారు. మనఊరు -మనబడి కార్యక్రమంలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకో బడతాయని ఎంపీపీ మందలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని యెడల తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్ మాట్లాడుతూ.. మండ లంలోని ఇద్దరు చనిపోయిన రైతులకు రైతుభీమా రావడం ఆలస్యమైందని, వారికి వెంటనే రైతు భీమా వచ్చేటట్లు చూడాలని, నూతనంగా 4 అంగన్వాడీ పాఠశాలను ఏర్పాటు చేసేవిధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని సభదృష్టికి తీసుకురాగా వెంటనే ఎంపీపీ తక్షణమే స్పందించి వ్యవసాయ అధి కారితో మాట్లాడి.. చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకునే విధంగా వారికి వెంటనే రైతుబీమా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల వైస్ ఎంపీపీ సంధ్య, ఎంపీడీవో భాస్కర్, డీటీ బిశ్వనాయక్, వెంకటపూర్ ఎంపీటీసీ సుగుణమ్మ, పోతారెడ్డిపల్లి, వెంకటాపూర్ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య ఏపీఎం చంద్రయ్య, వివిధ గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయా సిబ్బంది పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్

• బీఆర్ఎస్ నాయకులు పులిజ్వాల చంద్రకాంత్



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన భీమని జంగయ్య కుమార్తె చిన్నారి లావణ్య(11) మృతి చెందిన విషయం యువ నాయకులు పులిజ్వాల చంద్ర కాంత్ ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి 5వేల ఆర్థికసాయం చంద్రకాంత్ ద్వారా బాధితురాలి తండ్రికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల జంగయ్య, వార్డు సభ్యులు కొమ్ము తిరుపతి, కృష్ణ కుమార్, యాదయ్య, రాములు, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, వెంకటయ్య, కృష్ణ, మల్లేష్, పర్శరాములు, యాదయ్య, బంగారు, వెంకటయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులు.. ఆర్అండ్ఆర్ కాలనీకి తరలివెళ్లాలి



• అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవతెలంగాణ- బిజినేపల్లి

పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా వెంకటాద్రి బ్యాలెన్ సింగ్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న ఐదుగ్రా మాల ప్రజలకు వట్టెం వద్ద ఏర్పాటుచేసిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మౌలిక వసతులతో ఇదివరకే నిర్వాసితులకు అందించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తరలి వెళ్లాలని ఆయా గ్రామాల ప్రజలకు అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. గురువారం మండలంలోని వెంకటాద్రి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో భాగంగా ముంపునకు గురవుతున్న ఆనెకాన్‌పల్లి గ్రామం, ఆనెకాన్‌పల్లి తాండా, కారుకొండతండా, రామ్‌రెడ్డిపల్లి తండా, వట్టెం, గుట్టతండా, పోతిరెడ్డిపల్లి గ్రామాల నిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్ ఆర్ కాలనీ అదనపు కలెక్టర్ మోతిలాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్రభుత్వం 60 ఎకరాల్లో 466 ప్లాట్లను ఏర్పాటు చేసి అన్ని మౌలిక వసతులు కల్పించి నిర్వా సితులందరికీ ప్లాట్లు అందజేసినట్లు ఆయా గ్రామాల ప్రజలు ముంపునకు గుర‌వుతున్న ప్రాంతాలను అక్కడ ఉంటున్న నివాసాలను వదిలి నూతనంగా అందజే సిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి రావాలని ఆయన కోరారు.

ఇప్పటికే ఒక్కో కుటుం బానికి రూ. 12 లక్షల 54వేలు చెల్లించినట్లు ఆయన తెలిపారు. 30శాతం మంది ప్రజ లు నివాసాలను ఏర్పాటుచేసుకొని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నివాసం ఉంటు న్నా రని మిగతా 70శాతం ప్రజలు ఇండ్లను నిర్మాణం చేసుకొని వెంటనే రావాలని ఆయన సూచించారు. రిజర్వాయర్ పనులకు ఆటంకం కలుగుతున్నందున, ఆ యా గ్రామాల ప్రజలు రిజర్వాయర్ నిర్మాణపనులకు సహకరించి వెంటనే గ్రా మా లను వదిలి రావాలని కోరారు. ఆర్‌అండ్ ఆర్ కాలనీలో నిర్మించిన సీసీరోడ్ల, విద్యుత్‌సౌకర్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని ఆయన పరిశీలించారు. ఆయనతోపాట నీటిపారుదల ఎస్సీ పార్థసారథి, ఈఈ బ్యూఐడీ డీఈ ప్రతాప్, కృష్ణమాచారి, తాసిల్దార్, అధికారులు ఉన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కంటి వైద్య శిబిరాన్ని గురువారం మండలంలోని వెంకయపల్లి, గుమ్మకొండ గ్రామంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సత్యంయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పగడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిబిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన కంటి అద్దాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయపల్లి గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి వైద్య అధికారి ప్రియాంక, సూపర్వైజర్ గౌస్, సురేందర్‌రెడ్డి, డీఈవో దశరథం, ఏఎన్ఎం ప్రమీల, నిర్మల, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యుల శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్‌బాష, ఆయూబ్‌ఖాన్, పంచాయత్ కార్యదర్శి హేమలత, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ- కోడేరు

మండలంలోని మైలారం గ్రామంలో సర్పంచ్ మిద్దె మశన్న తండ్రి బి చ్చన్న బుధవారం సాయంత్రం మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన బుడ్డ బాలయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెం దారు. విషయం తెలుసుకున్న రంగినేని అభిలాష్‌రావు, మిద్దె బిచ్చన్న మరి యు బాలయ్య భౌతిక కాయాలకు పూలమాలవేసి నివాళు లర్పించి వారి కు టుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుం బాలకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ వైస్‌ప్రెసిడెంట్ వీరపాగ చెన్నకేశవులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ శక్తిగా ఎదగాలన్నదే లక్ష్యం

• అంబేద్కర్ పార్టీ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ బహదూర్



తిమ్మాజీపేట : దళితులందరూ ఏకమై రాజకీయ శక్తిగా ఎదగాలన్నదే అంబేద్కర్ పార్టీ లక్ష్యమని అంబేద్కర్ పార్టీ వ్యవస్థాపకులు శ్రీనివాస్ బహదూర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తమను ఓటర్లు గానే వాడుకుంటున్నారు. తప్ప అభివృద్ధి పట్టించుకోవడం లేదన్నారు. ఎక్కడ చూసినా దళితులపై దాడులు అన్యాయంగా అక్రమంగా కేసులు పెడుతున్న దళితులకు మద్దతు తెలిపేవారు కరువయ్యారని అన్నారు. దళితుల హక్కుల సాధన కోసం అంబేద్కర్ పార్టీ ఏర్పాటు చేశామని ప్రత్యేక బడ్జెట్ ధ్యేయంగా కృషి చేస్తామన్నారు దళితులకు అండగా ఉంటా దళితుల పక్షాన పోరాటం చేస్తానని శ్రీనివాస్ బహదూర్ అన్నారు.

పేదల ఇళ్లస్థలాలను కబ్జాచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



• డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణ- బల్మూరు

మండలంలోని చెన్నారంలో పేదలకు ఇచ్చిన ఇండ్లస్థలాలను ఎమ్మెల్యే అనుచరులు బీఆర్ఎస్ నాయుకులు కబ్జా చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు. గురువారం చెన్నారంలో ఆక్రమణకు గురైన భూములను పరిశీలించారు. పేదల ఇళ్లస్థలాలకోసం చెన్నారంలో 140సర్వే నంబర్‌లో ఆరు ఎకరాల 36 గుంటల భూమినీ.. ప్రభుత్వం కొనుగోలు చేసింది. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2005లో అప్పట్లో మంత్రి గొల్లపల్లిసూర్యారావు ద్వారా సర్టిఫికెట్లు అందజేసినట్లు డాక్టర్ వంశీకృష్ణ చెప్పారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. పేదల ఇంటి నిర్మాణంకోసం కొనుగోలుచేసిన భూములు అధికారపార్టీ అండదండలు ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే కబ్జాకోరులు ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లనిర్మాణం చేపట్టకపోగా ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇంటిస్థలాలను కబ్జా చేయడం దారుణమన్నారు. పేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిని ఇతరులకు అమ్మితే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి నాయకులు శ్రీపతిరావు, సుధాకర్‌గౌడ్, కాశన్న యాదవ్, జంగయ్య, రాంప్రసాద్‌గౌడ్, మల్లేష్, గోపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి



నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలను కేటాయించాలని టీయూ డబ్ల్యూజే-హెచ్143 నాయకులు కలెక్టర్ పి ఉదయ్ కుమార్‌ను కోరారు. గురువారం కలెక్టర్ పి ఉదయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లా తెలంగాణా యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు అబ్దుల్లాఖాన్, ఐజేయు నాయకులు కెఎస్, సురేష్, జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. రాజేష్‌గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియాజర్నలిస్టు యూనియన్ జిల్లాగౌరవ అధ్యక్షుడు శేఖరచారి, జిల్లా అధ్యక్షడు ఖానాపురం ప్రదీప్‌కుమార్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అర్హతగల జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు అందించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వీడియో, ఫొటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజలతోనే..



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలో గురువారం ముఖ్యకార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి జూపల్లికృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలతోనే ప్రజాలకోసమే పనిచేస్తున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపక్ష శాసనసభ్యుడిగా ఉంటూ ఆనాటి ప్రభుత్వం బలవంతపు విద్యుత్ బిల్‌ల వసూళ్లపై పోరాటంచేసి జైల్‌కి వెళ్లానే తప్ప అధికారానికి లొంగలేదని అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చినమాట ప్రకారం రూ. 1300 కోట్ల విద్యుత్‌బకాయిలు మాఫీ చేశారని అన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందులను తాపించాలి: డాక్టర్ ఎం యాదగిరి



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల పరిధిలోని మాధవస్వామినగర్, మంచాలకట్ట గ్రామాల్లో డాక్టర్ ఎం యాదగిరి ఆధ్వర్యంలో గురువారం గొర్రెల, మేకులకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెంపకందారులు జీవాలకు నట్టాల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, శివరాం నాయక్, పెంపకదారులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీకి విద్యార్థుల ఎంపిక..



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్‌రామయ్య పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బూజురి జశ్వంత్ (మాధారం), మహమ్మద్ సాహిద్ (ఊర్కొండపేట) ఇద్దరు విద్యార్థులు కల్వకుర్తి పట్టణంలో గురువారం నిర్వహించిన డివిజన్‌స్థాయి క్రికెట్ టోర్నీకి ఎంపికయ్యారు. ఎంతోమంది క్రీడాకా రులు పాల్గొన్న ఈ టోర్నీ సెలెక్షన్లో తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావ డంపై పాఠశాల చైర్మన్ సామలతిరుపతయ్య విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్‌రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు మరి న్ని ఉన్నతమైన విజయాలుసాధించాలని ప్రోత్సహిస్తూ అభినందనలు తెలి యజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామానికి చెందిన వడ్డేమన్ యాదమ్మ శ్రీశైలం దంపతుల కూతు రు ఐశ్వర్య(10) ప్రమా దవశత్తు అగ్గిలో పడి ఒళ్లం తా కాలింది. చికిత్స నిమి త్తం కల్వకుర్తి ప్రభు త్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అనంతరం ఉస్మానియా ఆస్పత్రికి తరలించా రు. విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుడు, వార్డు మెంబర్ అజహార్ ద్వారా తెలుసుకున్న మాదారం సర్పంచ్ నిఖిల్ రెడ్డి వెంటనే స్పందించిన నిఖిల్‌రెడ్డి నిఖిల్ అన్న యువసేన పేరిట రూ. 5వేల తక్షణ సాయం అందజేశారు. ఈ సాయాన్ని కాంగ్రెస్ నాయకులు అజహార్, అజ్జు, కైసర్ లు ఉస్మానియా హాస్పిటల్‌లో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

25న గద్వాలకు తమ్మినేని వీరభద్రం రాక

నవతెలంగాణ- అలంపూర్

ఈనెల 25 న గద్వాలలో జరిగే సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపల్లె దేవదాసు, రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం పదిగంటలకు చిన్నోనిపల్లి రిజర్వాయర్ వద్దకు వెళ్లి నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతారని, అనంతరం గద్వాలలోని అక్షయ బాంకెట్ హాల్‌లో జరిగే సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వెస్లీ, సీపీఎం రాష్ట్ర కమిటీసభ్యుడు ఎంవీ రమణ సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని సీపీఎం సభ్యులు, సానుభూతిపరులు హాజరుకావాలని కోరారు.

స్వచ్ఛ పరిసరాల కోసం కృషి చేయాలి



నవ తెలంగాణ -కృష్ణ

స్వచ్ఛ పరిసరాల కోసం ప్రజలంతా బాధ్యతగా కృషి చేయాలని ఎస్బీఎం డీఆర్పీఎస్ మల్లిక్ పాషా, భార్గవ్ అన్నారు. గురువారం మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్ మిషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీపీ పూర్ణిమపాటిల్, ఎంపీడీవో శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలతోపాటు గ్రామ కార్యదర్శులు, గ్రామ వీవోఏలు జ్యోతివెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనగ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే గ్రామంలో స్వచ్ఛతను కాపాడుకోవాలని తెలిపారు. తడిపొడి చెత్తను వేరుచేసి డంపింగ్ యార్డ్‌కు తరలించే విధంగా అవగాహన పెంచాలన్నారు. అదేవిధంగా మురుగునీటిని బయటకు వదలకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో మరుగుదొడ్లను నిర్మించుకోనేవిధంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో విజయలక్ష్మి, కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్‌ఖాదర్, సర్పంచ్‌లు శివప్ప, రామకృష్ణా, ధని ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్



నవతెలంగాణ -నర్వ

మండలంలోని గురువారం జరిగిన ఎర్రగుంట అయ్యలప్ప కుమారుడి వివాహవేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మండలంలోని తీలేటి శ్రీపాల్‌రెడ్డి మనవరాలి డోలారోహణలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు రఫిక్, అజిత్‌సింహరెడ్డి, భూపాల్ రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నవతెలంగాణ-మరికల్

మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన మహేష్ మంగళవారం ఉదయం ఊరుబయట తన ఒంటిపై పెట్రోల్‌పోసుకొని ఆత్మహత్య ప్రయత్నంచేసిన సంఘటన తెలిసిన విధితమే.. మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున 2గంటలకు చనిపోయారని కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడికి తండ్రి మల్లప్ప, తల్లి భీమమ్మ, భార్య సంగీత ఒక కూతురు ఉన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ- ఉండవల్లి

మానపాడు మండల కేంద్రంలోని గురువారం గర్భిణులకు రక్తహీనత సమస్యల నివారణ కోసం 44మందికి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసినట్లు తన్వీర్ అన్నారు. ఈ కిట్‌లో కేజీ న్యూట్రీషనల్ మిక్స్ పౌడర్ (రెండు బాటిళ్లు), ఒక కేజీ ఖర్జూరం, మూడు బాటిళ్ల ఐరన్ సిరప్, ఒక అల్బెండజోల్ మాత్ర, అర కేజీ నెయ్యి ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంధ్యారాణి, తిరుపాలమ్మ, అనసూయ, పరిమళ పాల్గొన్నారు.

రెండు నెలలుగా రేషన్ డీలర్ల కమిషన్ బంద్

- రూ. 70 లక్షలు బకాయిలు
- దుకాణాల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన

నవతెలంగాణ -అచ్చంపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెలా పేదలకు, తెల్లకార్డు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. రేషన్ డీలర్లకు ప్రభుత్వం కమిషన్ చెల్లించడం జరుగు తుంది. గత రెండు నెలలుగా రేషన్ డీలర్లకు ప్రభుత్వం నుండి కమిషన్ రాకపో వడంతో రేషన్ దుకాణాల నిర్వహణ భారమైందని డీలర్లు ఆందోళన చెందుతున్నారు. రేషన్ దుకా ణాల నిర్వహణ, అద్దె, హమాలి, ఇంటర్నెట్, ఇతర ఖర్చులు డీలర్లు భరిస్తున్నారు. ఇచ్చేదే కొంచెం కమిషన్ అది కూడా సకాలంలో చెల్లించకపోతే.. తమ పరిస్థితి ఏమిటని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలో 558డీలర్లు ఉన్నారు. 20మండలాలు 461 గ్రామపంచాయతీలలో రూ. 2లక్షల 30వేలపైగా రేషన్ కార్డులు ఉన్నాయి. లబ్ధిదారుల కార్డుల ఆధా రంగా ఒక్కొక్క డీలర్‌కు ప్రతినెల 30నుంచి 100 కిలోల బియ్యం పంపిణీ చేస్తారు. డీల ర్లకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 70 రూపాయలు చొప్పున కమిషన్ చెల్లిస్తుంది. ఇలా ఆయా నెలలో ఏ ఏ డీలర్ ఎన్ని క్వింటాళ్లు విక్రయించే దాని ప్రకారంగా లెక్కించి కమిషన్ ఇవ్వడం జరుగుతుంది. గతఏడాది నవంబర్‌వరకు జిల్లా పౌరసరఫరాల శాఖనుంచి డీలర్ల కు కమిషన్ ఇచ్చారు. కానీ డిసెంబర్‌నుంచి హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి నేరుగా డీలర్ల అకౌంట్లో కమిషన్ జమవుతుందని జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు చెపు తున్నారు. కానీ డిసెంబర్, జనవరి నెలలుగా కమిషన్ పెండింగ్‌లో ఉంది. ఫిబ్రవరి నెల కు సంబంధించిన కమిషన్ జమవుతుందో లెదొనని రెషన్‌డీలర్లు ఆందోళన చెందు తున్నారు. ఏ డీలర్లు ఎన్ని క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేశారు. ఎంత మిగిలింది లేనిది ఈ పాస్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదవుతున్నాయి. కానీ కమిషన్ రావ డంలో తీవ్ర ఆలస్యమవుతంది. డిసెంబర్‌కు సంబంధించిన కమిషన్‌గా రూ.48.లక్షల 17 వేలు, జనవరికి సంబంధించిన కమీషన్ రూ. 22.లక్షలు మొత్తం రూ. 70 లక్షలు బకా యిలు రావాల్సింది ఉంది.

నివేదికలు పంపించాం

ఇంతకుముందు జిల్లా అధికారుల నుంచి డీలర్లకు కమిషన్ ఇచ్చేవాళ్లం. ప్రభుత్వ నిర్ణయం మేరకు డిసెంబర్‌నెల నుంచి రాష్ట్ర కమిషనర్ కార్యాలయం నుంచి నేరుగా డీలర్లకు అకౌంట్లో కమిషన్ జమవుతుంది. చెప్పారు. ఏ డీలర్‌కు ఎంత కమిషన్ వస్తుందనేది నివేదిక సిద్ధంచేసి రాష్ట్ర అధికారులకు పంపించాం. త్వరలో డీలర్లకు కమిషన్ జమ అవుతుంది.

- డీఎస్‌వో, మోహన్‌బాబు, నాగర్ కర్నూల్

ఆలయ అభివృద్ధికి రూ.20వేలు విరాళం



నవ తెలంగాణ- మరికల్

మండల పరిధిలోని తీలేరు గ్రామంలోని గ్రామ దేవత ఎల్లమ్మ అవ్వ దేవాలయానికి నర్వ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, వంతు సాయంగా వంట సామాగ్రికి కావాల్సిన వస్తువులకు గాను తనవంతుగా రూ. 20వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం మరికల్ సర్పంచ్ గోవర్ధన్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తిరుపతయ్య, కుమ్మరి చెన్నప్ప, జంగం వీరన్న అశోకు, శేఖర్, ఎల్లమ్మ గుడికి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి





- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ -గట్టు

పదోతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని చాగదోనలో జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరై విద్యాబోధన గావించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. వచ్చే పదోతరగతి పరీక్షలలో విద్యార్థులు వంద ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ విద్యాబోధన చేయాలన్నారు. పదోతరగతి విద్యార్థుకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద జెడ్పీ హైస్కూల్లో రూ.26 లక్షలు తో చేపట్టిన పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. యూపీఎస్ పాటశాలలో రూ.6 లక్షలతో చేపట్టిన పనులు పూర్తయ్యాయని, టైయిలెట్స్, కాంపౌండ్‌వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.అనంతరం బల్గెరలోని సిపిఎస్ స్కూల్ ను సందర్శించారు. స్కూల్ నందు మన ఊరు మన బడి కింద రూ.7 లక్షల తో పనులు చేపట్టగా టైయిలెట్స్, వాటర్ ట్యాంక్ పనులు మిగిలి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. మాచర్లలోని ప్రైమరీ స్కూల్‌లో రూ.5, లక్షలతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలనీ, ఉర్దూ స్కూల్‌లో రూ.3.90 లక్షలతో చేపట్టిన టైయిలెట్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో చేపట్టిన పనులకు టెండర్లు వేసి అభివృధి పనులను పూర్తి చెయించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మిట్టదొడ్డి అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థులఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రెండో విడత కంటివెలుగు కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకొని ఉచితంగా అద్దాలు పొందాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం మండలం పరిధిలోని మిట్టదొడ్డిలో స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ నెల 16 నుంచి క్యాంప్ నడుస్తున్నదని ఇప్పటివరకు 726మందికి కంటిపరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాస్ 43 అందజేశామని 157 ప్రిస్క్రిప్షన్ గ్లాస్ వారి ఇళ్లకు పంపుతామని డాక్టర్ కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడికి వచ్చిన కంటిరోగులను వివరాలు అడిగి తెలుసు కు న్నారు. ప్రభుత్వం పేదల కంటి ఆరోగ్యానికి కంటివెలుగు కార్యక్రమం ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిట్టదొడ్డిలో ఇంకా ఐదు రోజులపాటు కంటివెలుగు పరీక్షాకేంద్రం ఉంటుందని గ్రా మంలోని 18సం వత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయిం చుకొని ఉచితంగా కంటి అద్దాలు పొందాలని కలెక్టర్ గ్రామ ప్రజలకు సూచించారు.

గ్రామంలోని ప్రతి వార్డులో ఇంటింటి కీ వెళ్లి ప్రజలను అవగాహన కల్పించి కంటివెలుగు శిబిరానికి తరలించాలని వైద్యసిబ్బందికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మండల పర్యటనలో భాగంగా గట్టులోని ఉన్న వాకిలిగెరిని కలెక్టర్ పరిశీ లించారు. గతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాల్వ పూ ర్తిగా దెబ్బతిని కూలిపోయిందని, దాంతో ప్రజలకు దుర్వాసన వస్తుందని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, త్వరగా డ్రైనేజీ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో డీఈ రవీందర్, ఎంపీడీవో చెన్నయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, ఇన్చార్జి ప్రో గ్రాం ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ నరేష్, అప్తాల్మిక్ సత్య చరణ్ తేజ, క్యాంప్ కో-ఆర్డినేటర్ స్వర్ణల త, మిట్టదొడ్డి సబ్‌సెంటర్ ఏఎన్ఎం షాహిన్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోతే భూములను వేలం వేస్తాం



- పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

నవతెలంగాణ- నర్వ

సొసైటీ తరపున రైతులు తీసుకున్న రుణాలను చెల్లించకపోతే సొసైటీ నష్టాల బారిన పడుతుందని చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. రుణాలు తీసుకున్న ఆయా గ్రామాల రైతులు తీసుకున్న దీర్ఘకాలి రుణాలను తక్షణమే చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరిం చాలన్నారు. లేనిచో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతులు పొందిన దీర్ఘకాలిక రుణాలను చెల్లించిన యెడల మొండి బకాయిలు ఉన్న రైతులకు సంబంధించిన తనఖాపెట్టి భూములను చట్టపరంగా వేలం వేసేందుకు ఏర్పాట్లను చేయడం జరుగుతుం దన్నారు. రుణం పొందిన ప్రతి రైతు స్పందించి అట్టి రుణాలను చెల్లించేందుకు ముందుకు రావాలన్నారు. జిన్నారం గ్రామా రైతు జి మహేశ్వర్ రెడ్డి,అయన భార్య మాధవి అప్పును అధ్యక్షులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి గారితో మాట్లాడి 2 లక్షల 80 వేల రూపాయలను చెల్లించడం అయినది.అదేవిధంగా జంగంరెడ్డిపల్లె గ్రామా రైతు వెంకట్ రెడ్డి 1లక్ష, కన్మనూర్ గ్రామా రైతు గుంటిపల్లి గోపాల్ రెడ్డి కుమారుడు అర్జున్ రెడ్డి 1లక్ష 25 వేల రూపాయలను చెల్లించడం జరిగిందని సీఈవో ఉదయ్ కుమార్ తెలిపారు. కావున ప్రతి రైతు కూడా ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకొని సంఘ అభివృద్ధి కి సహకరించాలన్నారు.వెంకట్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి అజిత్ సింహారెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ సాగర్, ఆనందు, వెంకటన్న బ్యాంకు మేనేజర్ గోపాల్ గౌడ్, సూపర్వైజర్ రఘు ,సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి



నవతెలంగాణ -ధన్వాడ

మండలంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణ, ఇండ్ల మధ్యలో ప్రమాదకరం ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ప్రభుత్వపాఠశాల ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండ్లు, పాఠశాలల ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కలెక్టర్ ఆదేశించినా అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదాలు జరిగితే ప్రభుత్వ విద్యుత్ అధికారులే బాధ్యతవహించాల్సి ఉంటుందన్నారు. తక్షణమే విద్యుత్‌ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వెంకటేష్‌ముదిరాజ్, మండల అధ్యక్షుడు రవియాదవ్, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, అశోక్, బాల్‌చందర్, చెన్నయ్య, తదితరుల పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నామినేషన్‌కు తరలి వెళ్లిన పీఆర్‌టీయూటీఎస్ సంఘం సభ్యులు

నవతెలంగాన- నారాయణపేట టౌన్

మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ గుర్రం చెన్నకేశవ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నారాయణ పేట జిల్లాలోని వివిధ మండలాల నుంచి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. జనార్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నిక ఉపాధ్యాయుల అధ్యాపకుల ఆత్మ గౌరవం కోసం కార్పొరేట్ వ్యక్తులను చిత్తుగా ఓడించి సీపీఎస్ రద్దుకోసం 317 జీవోలో నష్ట పోయిన వారికి న్యాయం చేయడం కోసం గుర్రం చెన్నకేశవ రెడ్డి ని గెలిపించండి అని ఉపాధ్యాయుల ను కోరారు.జిల్లా లోని మండలాల బాధ్యులు, శ్రీనివాస్ రెడ్డి, రఘువీర్ సత్య నారాయణ రెడ్డి, శ్రీనివాస్,నరేందర్, రవికుమార్, వెంకటేష్, రమేష్, సంతోష్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, వీరుపక్షాప్ప, ప్రకాష్ గౌడ్, వాణిశ్రీ ఎల్లప్ప,భాస్కర్, మధు సుధన్, నవీన్, శివశంకర్,జనార్దన్, శివ శంకర్ విశ్వనాథ్, శేఖర్, తిమ్మన్న, జహీరోద్దీన్, భాస్కర్, శ్రీనివాస్, అనంతయ్య, వేణుగోపాల్, రాష్ట్ర బాధ్యులు శంబులింగం, నాగార్జునరెడ్డి మల్లేశం, శ్రీనివాస్, కృష్ణయ్య అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్ఎంఆర్ ఉద్యోగి వేతనాన్ని ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవ తెలంగాణ - కందనూలు

.ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్లో నాగర్కర్నూల్ జిల్లాలో అధికారుల వేధింపులు మానుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసు డిమాండ్ చేశారు. గురువారం వర్క్ చార్జ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ ఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఆర్ ఉద్యోగి రామచంద్రయ్యకు గత 20 నెలలుగా వేతనం ఇవ్వడం లేదని, దీంతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతం అడిగితే అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని ఎవరికీ చెపుతావో చెప్పుకో పో అంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఉద్యోగులతో ప్రభుత్వ పనులు కాకుండా సొంత పనులు చేయించుకుంటున్నారని విమర్శించారు. గ్యాంగ్ మెన్లు నమస్తే సరిగా పెట్టడం లేదని ఒక డిప్యూటీ అధికారి వేధిస్తున్నారని, జిల్లాలో అతని ఏమి చెప్తే అదే నడుస్తుందని ఇలాంటి అధికారులు వేధింపులు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. వెంటనే వేధింపులు ఆపాలని రామచంద్రయ్యకు ఇవ్వాల్సిన వేతనం వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ అండ్‌బీ ఈఈ భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు, వర్క్ చార్జర్ రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి, జంగయ్య ,శేఖర్, శివరాములు , మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ- ఉండవల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం అమరవాయి గ్రామంలో మూడో రోజు కొనసాగిందని ప్రాథమిక వైద్యులు రాజీనా తన్వీర్ తెలిపారు. గురువారం కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 125 మందికి పరీక్షలు నిర్వహించి,18 మందికి కళ్లద్దాలు అందజేసినట్లు తెలిపారు. అద్దాల కోసం రిపోర్టు పంపినట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలోని కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారందరూ ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు వెంకటేష్ ప్రచార్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీనిధి, ఎన్‌పీఏపై సమీక్ష



కందనూలు: అచ్చంపేట క్లస్టర్ మండలాలైన అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూరు, లింగాల, ఉప్పునుంతల వీవోఏలకు, సీసీ లకు కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ నాగర్ కర్నూల్‌లో స్త్రీనిధి, ఎన్‌పీఏ మీద సమీక్ష సమావేశం డీఆర్‌డీఓ సమక్షంలో నిర్వహించారు. రివ్యూలో భాగంగా మార్చి పదో తారీకు వరకు రికవరీ కానిచో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఆర్‌డీఓ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఎం- బాల్, ఆర్‌ఎం స్త్రీనిధి, స్త్రీనిధి సిబ్బంది, సీసీఎస్ , వీఓఏ లు పాల్గొన్నారు.

గెజిట్ విడుదల

కందనూలు : ఇప్పటివరకు వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో అంత ర్భాగంగా ఉన్న వల్లభంపల్లిని నాగర్‌కర్నూల్ మండలం, జిల్లాలో ఇప్ప టినుంచి అంతర్భాగమైనట్లు గెజిట్ విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ ఉదయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లభంపల్లి గ్రామాన్ని మండలంలోని జిల్లా పరిధిలోకి బదిలీ చేస్తూ గెజిట్ విడుదల చేసినట్లు తెలిపారు.

ప్రసవ సమయంలో...ప్రతి రెండు నిమిషాలకు

ఓ మహిళ మృతి

డబ్ల్యూహెచ్ఓ ఆందోళన



న్యూయార్క్ : గర్భధారణ, ప్రసవ సమస్యలపై గురువారం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. గర్భధారణ, లేదా ప్రసవ సమయంలో ప్రతి రెండు నిమిషాలకు ఓ మహిళ మృతి చెందుతున్నదని తాజా గణాంకాలను సూచించే ఓ నివేదిక పేర్కొంది. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. గర్భధారణ, ప్రసవం అనేవి మహిళలందరికీ ఆశాజనకంగా, సానుకూల అంశంగా ఉండాల్సి ఉండగా.. ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా పదిలక్షలకు పైగా మహిళలకు ఇది ప్రమాదకరంగా మారుతోందని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో మరియు అనంతరం ప్రతి స్త్రీ, బాలికలకు సురక్షితమైన ఆరోగ్య సేవలు అందాల్సిన అవసరాన్ని ఈ గణాంకాలు చూపుతున్నాయని అన్నారు. ప్రతి స్త్రీ తన సంతానోత్పత్తి సమయంలో పొందాల్సిన హక్కులను పూర్తిగా అందించాల్సిన ఆవశ్యకతను పునరుద్ఘాటించారు.

ప్రసవానంతరం తీవ్ర రక్తస్రావం, అధిక రక్తపోటు, గర్భధారణ సమయంలో అంటువ్యాధులు, తీవ్రమయ్యే శారీరక సమస్యలు, అసురక్షిత అబార్షన్ కారణంగా వచ్చే సమస్యలు ప్రసూతి మరణాలకు కారణమవుతున్నాయని పేర్కొంది. ఇవన్నీ చాలావరకు నివారించతగినవి, చికిత్స చేయదగినవేనని తెలిపింది. ప్రసూతి మరణాలు పేద, యుద్ధ ప్రభావిత దేశాల్లో అధికంగా ఉంటున్నాయని తెలిపింది.

2000-2015 మధ్య ప్రసూతి మరణాలను తగ్గించడంలో గణనీయమైన పురోగతి కనిపించినప్పటికీ.. 2020 నుంచి ఐదేండ్లలో కొన్ని దేశాల్లో ఆ సంఖ్య అలాగే నిలిచిపోగా, మరికొన్ని దేశాల్లో పెరిగినట్టు ఆ నివేదిక పేర్కొంది. 2016 నుంచి ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ దేశాలు మాత్రమే ప్రసూతి మరణాల రేటుని గణనీయంగా తగ్గించగలిగాయని తెలిపింది. నివేదిక ప్రకారం... ఎనిమిది ఐక్యరాజ్యసమితి ప్రాంతాల్లో యూరప్, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు కరేబియన్ దేశాలలో ప్రసూతి మరణాల రేటు 17 శాతం పెరిగినట్టు పేర్కొంది. రెండు రీజియన్‌లలో ఎలాంటి పెరుగుదల లేదని తెలిపింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ప్రసూతి మరణాల రేటు 35 శాతం తగ్గగా, దక్షిణాసియలో 16 శాతం తగ్గినట్టు నివేదిక వెల్లడించింది. 2020లో మొత్తం ప్రసూతి మరణాల్లో 70 శాతం ఆఫ్రికాలోని దక్షిణ ప్రాంతాల్లో నమోదైనట్టు పేర్కొంది.

మానవతా సంక్షోభాలను ఎదుర్కొంటున్న తొమ్మిది దేశాల్లో ఈ రేటు ప్రపంచ సగటు కంటే రెట్టింపుగా ఉందని తెలిపింది. సుమారు 2.7 కోట్ల మందికి ఆధునిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో లేవని, సుమారు మూడింట ఒకవంతు మంది స్త్రీలు వైద్యులు సిఫార్సు చేసిన ఎనిమిది ప్రసవాంతర తనిఖీల్లో నాలుగింటిని కూడా కలిగి లేరని, అలాగే అవసరమైన ప్రసవానంతర సంరక్షణను పొందడం లేదని నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి ఆరోగ్య సంరక్షణపై కొంత ప్రభావం చూపి ఉండవచ్చని, అయితే వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు అదనపు కృషి చేయాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది.

సురక్షితమైన వైద్యసదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో లక్షలాది కుటుంబాల్లో ప్రసూతి మరణం విషాదాన్ని నింపుతోందని యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేథరిన్ రస్సెల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఓకే సంవత్సరంలో 2,80,000 కంటే ఎక్కువ మరణాలు అనైతికమని ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నటాలియా కనెమ్ పేర్కొన్నారు. ఈ మరణాలను అడ్డుకునేందుకు అవసరమైన సాధనాలు, వైద్యజ్ఞానం, వనరులు ఉన్నాయని... కానీ ఇప్పుడు మనకి కావాల్సింది ప్రభుత్వాల చొరవ అని అన్నారు.

నేను బీఫ్ తింటాను

- మేఘాలయ బీజేపీ చీఫ్



షిల్లాంగ్ : తాను బీఫ్ (ఆవు మాంసం) తింటానని మేఘాలయ బీజేపీ చీఫ్ ఎర్నెస్ట్ మాప్రీ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీఫ్‌పై నిషేధం లేదనీ, ఇతర రాష్ట్రాలు విధించిన ఆంక్షలపై తాను ప్రకటన చేయనని అన్నారు. తమ రాష్ట్రంతో పాటు తాను కూడా బీఫ్‌ను ఆహారంగా తీసుకుంటానని స్పష్టంచేశారు. ఇక్కడి ప్రజల జీవన శైలిలో బీఫ్ కూడా భాగమనీ, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. భారతదేశంలో కూడా అలాంటి నియమం లేదని... కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం ఇటువంటి చట్టాలను ఆమోదించాయని అన్నారు. రాష్ట్రంలో కబేళాలు పరిశుభ్రంగా ఉన్నాయనీ, ఆవులు, పందులను తీసుకువస్తారని.. ప్రజలు వారి ఆహారపు అలవాట్లను అనుసరించి తీసుకుంటారని అన్నారు. ఈ నెల 27న మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్నెస్ట్ మాప్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. మేఘాలయ ప్రజలు మార్పును కోరుకుంటున్నారనీ, ఇక్కడ కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత ప్రాంతమైన అసోంలో పశువధ, గో మాంసం రవాణా, విక్రయాలపై నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. హిందువులు నివసించే ప్రాంతాల్లో బీఫ్ తినడంపై నిషేధం విధించాలంటూ ఈశాన్య రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు ఎక్చేంజ్ భాగస్వామ్యం

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో ప్రైయివేటు వలయం లో అత్యంత పెద్ద బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు. యుఏఈలో ఆర్థిక సేవలకంపెనీ లులు ఎక్చేంజ్‌లు భారత్, గల్ఫ్ కార్పొరేషన్ కౌన్సిల్ (జీసీసీ) ప్రాంతాల మధ్య సరిహద్దులకు ఆవల చెల్లింపులను బలోపేతం చేసేందుకు ఒప్పందాలపై సంతకాలు చేసుకున్నాయి. ఈ భాగస్వామ్యం గురించి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రిటెయిల్ బ్యాంకింగ్ గ్రూప్ హెడ్ అరవింద్ వోహ్రా మాట్లాడుతూ.... తమ భాగస్వామ్యం పరస్పర సామర్థ్యాలపై నిర్మితమైందన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, లులు ఎక్చేంజ్ లోని ఉద్యోగులు, వినియోగదారులు తదితర భాగస్వాముల చెల్లింపుల అందుబాటును పొందుతుండగా, లులు ఎక్చేంజ్ నెట్‌వర్క్ విశ్వసనీయ పేర్లను వినియోగించుకోవచ్చన్నారు. లులు ఫైనాన్షియల్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ అదీబ్ అహ్మద్ మాట్లాడుతూ... హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో భాగస్వామ్యం పొందేందుకు, వారి డిజిటల్ బ్యాంకింగ్ పరిష్కరణల లో తమ చెల్లింపులను రెమిటెన్స్-యాజ్-ఏ-సర్వీస్ ప్లాట్ఫారంలో సన్నద్ధంగా ఉంచేందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు. యుఏఈ- భారత్ చెల్లింపుల కారిడార్ ప్రపంచంలోనే అతి పెద్దదన్నారు. ఈ భాగస్వామ్యం యుఏఈలో ఉంటున్న వేలాది భారతీయులకు నగదు బదిలీని సులభం చేసేందుకు ప్రస్తుత సామర్థ్యాలపై నిర్మిస్తున్నామన్నారు.

తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యూత్ కాంగ్రెస్ నేత తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను గురువారం భట్టి పరామర్శించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ స్వేచ్ఛగా ప్రచారం చేసుకునేందుకు హక్కు ఉందన్నారు. బీఆర్ఎస్ పాలన నియంతృత్వంగా ఉందని విమర్శించారు.

క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే కన్నుమూత



అహ్మదాబాద్ : ప్రముఖ క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే (85) గుండెపోటుతో కన్నుమూశారు. ఆమె కొన్నిరోజుల క్రితం గుండెపోటుకు గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కాగా, గురువారం ఉదయం చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచినట్టు వైద్యులు వెల్లడించారు. కనక్ రెలే మృతికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సినీనటి హేమామలిని, నృత్య కళాకారిణి సుధాచంద్రన్‌లు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు.

గుజరాత్‌కు చెందిన కనక్ 1937లో జూన్ 11వ తేదీన జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఆమె.. పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌లో విశ్వభారతి విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. అలాగే మాంచెస్టర్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం చదివారు. ఇక ముంబయి విశ్వవిద్యాలయంలో నృత్యంలో పీహెచ్‌డీ చేశారు. ఈమె భారతదేశపు అత్యంత సృజనాత్మక శాస్త్రీయ నృత్యకారులలో ఒకరిగా పేరు పొందారు. ఆమె నలంద నృత్య కళా మహావిద్యాలయ వ్యవస్థాపకురాలు. శాస్త్రీయ నృత్యానికి ఆమె చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులతో సత్కరించింది.

గోరక్ష గూండాల బాధితులకు ఏఐకేఎస్ సాయం

జునైద్, నజీర్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం



న్యూఢిల్లీ : గోరక్ష గూండాల చేతిలో దారుణ హత్యకు గురైన జునైద్, నజీర్ కుటుంబ సభ్యులు, బంధువులను ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ, సీఐటీయూ నేతలు ఓదార్చారు. రాజస్థాన్ రాష్ట్రం భరత్‌పూర్ జిల్లాలోని ఘాట్మికా గ్రామాన్ని కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, కోశాధికారి పి కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్, ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, రాజస్థాన్ కిసాన్ సభ సహాయ కార్యదర్శి సంజయ్ మాధవ్, సీఐటీయూ హర్యానా రాష్ట్ర అధ్యక్షుడు సత్బీర్ సింగ్ లతో కూడిన బృందం సందర్శించి.. జునైద్, నజీర్ కుటుంబ సభ్యులను పరామర్శించింది.

రెండు కుటుంబాలకు తాత్కాలిక సాయంగా ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. జునైద్ సోదరులు యూసుఫ్, జాఫర్ తమ బాధను కిసాన్ సభ నేతలతో పంచుకున్నారు. జునైద్ గ్రామంలో చిన్న దుకాణం నడుపుతున్నాడు. జాఫర్ కూతురు పెళ్లి ప్రపోజ్ చేసేందుకు జునైద్ తన స్నేహితుడు, డ్రైవర్ నజీర్‌తో కలిసి ఈ నెల 15న హర్యానా వెళ్లాడు. మరుసటి రోజు, హర్యానాలోని భివానీలోని లోహారులో ఇద్దరు మృతదేహాలు కాలిపోయి ఉన్నాయి. వారిని కిడ్నాప్ చేసి, 15 గంటల పాటు కొట్టి, ఆపై నిప్పంటించారు. కుటుంబానికి న్యాయం చేసేందుకు కిసాన్‌సభ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. ఇది మొదటి విడత సాయమని, రెండో విడత మళ్లీ అందిస్తామని అన్నారు. జునైద్ పిల్లలను కూడా నేతలు ఓదార్చారు. నజీర్ ఇంటికి చేరుకున్న నాయకులు అతని సోదరులు మహమూద్, హమీద్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్లింలు, దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గ్రామంలోని మసీదు దగ్గర నిర్వహించిన నిరసన ధర్నాలో నాయకులు పాల్గొన్నారు. కాగా, జంట హత్యల్లో ప్రధాన పాత్ర ఉన్నట్టు భావిస్తున్న భజరంగ్ దళ్ నేత సోనూ మణేశ్వర్‌ను కాపాడేందుకు ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుల జాబితా నుంచి సోనూ పేరును రాజస్థాన్ పోలీసులు తొలగించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్‌లతో సోనూ ఉన్న ఫోటోలు బయటకు వచ్చాయి.

రసాభాసగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక

- శుక్రవారానికి వాయిదా



న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక ముగిసినప్పటికీ.. ఆప్, బీజేపీ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీని ఎన్నుకునేందుకు గురువారం అసెంబ్లీలో కౌన్సిలర్లు సమావేశమైన కొద్దిసేపటికే సభ రసాభాసగా మారింది. అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఎంసీడీ మేయర్‌గా ఎన్నికైన ఆప్ సభ్యురాలు షెల్లీ ఒబెరాయ్ సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తుండగా.. బీజేపీ కౌన్సిలర్లు దాడికి దిగారు. కౌన్సిలర్లు కేకలు వేస్తూ, ఒకరిపై మరొకరు పిడిగుద్దుల వర్షం కురిపించుకున్నారు. రేఖా గుప్తా మైక్ లను ధ్వంసం చేశారు. మరికొందరు నీళ్ల బాటిళ్లు, యాపిల్ పళ్లతో పాటు చివరికి బ్యాలెట్ బాక్సులను కూడా విసిరికొట్టారు. కొందరు ఘర్షణ పడుతుంటే.. ఇంకొందరు వీడియోలు తీశారు. దీంతో కౌన్సిల్ కార్యకలాపాలు బుధవారం సాయంత్రం నుంచి ఎనిమిదిసార్లు వాయిదా పడుతూ.. గురువారం కౌన్సిల్ రద్దయింది. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాను స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహిస్తుంటే.. బీజేపీ కౌన్సిలర్లు తనపై దాడి చేసేందుకు యత్నించారని ఢిల్లీ మేయర్ ట్వీట్ చేశారు. బీజేపీ సభ్యుల తీరు సిగ్గుచేటని, అది వారి గుండాగిరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలు తమను విశ్వసించారని, క్రాస్ ఓటింగ్ కు తాము భయపడటం లేదని అన్నారు. బీజేపీ ఓటమి పాలైందని.. అందుకే వారు భయపడుతుండవచ్చని ఎద్దేవా చేశారు. బీజేపీ కౌన్సిలర్ల ప్రవర్తన దిగ్భ్రాంతిని కలిగించిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మండిపడ్డారు.

కేజ్రీవాల్ పీఏను ప్రశ్నించిన ఈడీ

- ఢిల్లీ మద్యం కేసులో...



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) బిభవ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రశ్నించింది. ఇప్పటి వరకు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో దర్యాప్తును ఎదుర్కొంటుండగా.. తాజాగా ఈ సెగ ముఖ్యమంత్రిని తాకింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసును ఈడీ, సీబీఐ వేర్వేరుగా విచారణలు జరుపుతున్నాయి. తాజాగా మరోసారి సిసోడియాకు సమన్లు ఇచ్చింది. వచ్చే ఆదివారం ఆయన అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఇప్పుడు ఈ కేసులో కేజ్రీవాల్ పీఏను ఈడీ ప్రశ్నించింది. బిభవ్ కుమార్‌ను న్యూఢిల్లీలోని ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ముందు ప్రశ్నించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనల ప్రకారం దర్యాప్తు అధికారులు అతని వాంగ్మూలాన్ని నమోదు చేశారని అధికారులు తెలిపారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, బిభవ్ కుమార్‌తో సహా కనీసం 36 మంది నిందితులు 170 ఫోన్‌లను ధ్వంసం చేశారని ఛార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. ఈడీ ఇప్పటి వరకు ఈ కేసులో రెండు ఛార్జ్‌షీట్లు, ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత వద్ద చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేసిన గోరంట్ల బుచ్చిబాబును సీబీఐ ఇటీవల ఈ కేసులో అరెస్ట్ చేసింది. విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, సమీర్ మహేంద్రు, శరత్ చంద్రా రెడ్డి, బినయ్ బాబులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది.

తమిళనాడులో ఘోర ప్రమాదం

- బస్సు, ట్రాక్టర్ ఢీకొని ఐదుగురు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- కృష్ణగిరి సమీపంలో ఘటన



కృష్ణగిరి : తమిళనాడులోని కృష్ణగిరిలో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ కార్మికులతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఒక ప్రయివేటు లగ్జరి బస్సు ఢీకొనడంతో ఐదుగురు కష్టజీవులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణగిరి జిల్లాలోని కావేరిపట్నం సమీపంలోని ఎర్రహల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ధర్మపురి జిల్లాలోని నూలహల్లి తాలూకా శవులూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు ఆంధ్రప్రదేశ్‌లోని డెకోట గ్రామానికి వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్‌పై వెళుతున్నారు. ఈ ట్రాక్టర్‌ను శివకాశీ నుంచి బెంగళూరు వెళుతున్న ఓమ్ని బస్సు ఎర్రహల్లి వద్ద ఢీ కొట్టింది. ఈ సమయంలో ట్రాక్టర్‌పై 12 మంది ఉన్నారు. వీరిలో మూడు నెలల శిశువుతో సహా ఐదుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా వారిని కృష్ణగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. మృతుల్ని మునుసామి (50), మల్లి (65), ముతు (20), వాసంతి (45)గా గుర్తించారు. ఈ ప్రమాదంపై కావేరిపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రైవర్ కరువుసామి (50)ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదస్థలాన్ని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ దీపక్ జాకోబ్ సందర్శించారు. అలాగే వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు.

మార్చి 2 నుంచి పీసీ డ్రైవర్, మెకానిక్ పోస్టులకు తుది పరీక్ష

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

కానిస్టేబుల్ డ్రైవర్, మెకానిక్ పోస్టులకు తుది పరీక్షలు మార్చి 2వ తేదీ నుంచి మొదలవుతాయని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వీవీ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. మార్చి 2 నుంచి 21వ తేదీ వరకు ఈ పరీక్షలు అంబర్‌పేట్‌లోని సీపీఎల్ పోలీసు గ్రౌండ్స్‌లో జరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ పోస్టులకు జరిగిన పీఎంటీ, పీఈటీ పరీక్షల్లో నెగ్గిన అభ్యర్థులు తుది పరీక్షకు అర్హులని తెలిపారు. సంబంధిత అభ్యర్థులు తమ అధికారిక వెబ్ సైట్‌లో 25వ తేదీ శనివారం నుంచి 28వతేదీ మంగళవారం వరకు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అందుకు సంబంధించిన సర్టిఫికేట్‌లను కూడా వెంట తీసుకు రావాలనీ, ఒక రోజు ముందే పరీక్ష జరిగే కేంద్రాన్ని చూసుకుని అడ్మిట్ కార్డులో సూచించిన పరీక్ష తేదీన నిర్ణీత సమయానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరోలను పటిష్ట పరుస్తాం : అంజనీకుమార్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర పోలీసులు నేరాల అదుపు, విచారణలో మరింత సామర్థ్యాన్ని సాధించడానికి గాను అన్ని జిల్లాల్లో క్రైమ్ రికార్డు బ్యూరో (డీసీఆర్‌బీ)లను పటిష్ట పరుస్తామని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ గురువారం తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరిగే నేరాలు, ఆ నేరాలకు కారణాలు, జరుగుతున్న తీరు తెన్నులు, నేరాలలో వస్తున్న మార్పులు, నేరస్తుల ఎత్తుగడల గురించి నేర నమోదు విభాగాలు మంచి విశ్లేషణ జరిపి నివేదికలు రూపొందించడం దర్యాప్తు అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతున్నదని అన్నారు. అయితే సాంకేతికంగా వీటికి మరిన్ని సదుపాయాలు కల్పించడం ద్వారా డీసీఆర్‌బీల పనితీరును మరమరింతగా మెరుగు పరచడానికి కార్యాచరణను రూపొందిస్తున్నామని అంజనీకుమార్ తెలిపారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చెప్పారు. ఉప ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్నికలెప్పుడొచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందులో భాగంగానే పూర్తి స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంస్థాగతంగా బీజేపీయే బలంగా ఉందన్నారు. గురువారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్‌లో బూత్ స్వశక్తీకరణ అభియాన్ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.ఇంద్రసేనారెడ్డి, విజయశాంతి, జితేందర్ రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, బంగారు శ్రుతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ కాంగ్రెస్, టీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలకు సంస్థాగతంగా బూత్ కమిటీలు లేవన్నారు.దేశంలోనూ సంస్థాగతంగా బీజేపీ బలంగా ఉందన్నారు. దేశంలో బీజేపీ హ్యాట్రిక్ ఫలితాన్ని సాధించబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ వైఫల్యాలు, కేంద్ర ప్రభుత్వ విజయాలతోపాటు స్థానిక సమస్యలను ప్రస్తావించడం ద్వారా ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకం కలుగుతున్నదని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రగిలించేందుకే మోడీ, బీజేపీనేతలపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే సంస్థాగతంగా పూర్తి స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు.

క్రోమా మ్యాజికల్ సమ్మర్‌తో మ్యాజిక్‌ను తెరవండి

నవతెలంగాణ : భారతదేశపు మొట్ట మొదటి, ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టా టా గ్రూప్‌నకు చెందిన క్రోమా, తమ అత్యంత ఆసక్తిగా అధిక ఎదురుచూస్తోన్న సమ్మర్‌సేల్‌ను ప్రకటించింది. ఇది వినియోగదారులకు ఎక్కువ ఆఫర్లను హోమ్ అప్ల యెన్సస్‌పై అందిస్తుంది. ఎండ వేడిమి ఈ సారి ఎక్కువ గా ఉంటుందనే అంచనాలతో పాటుగా ఈసారి ఎండలు కూడా ముందే రావడం, ఉక్కబోత ఉష్ణోగ్రతలు వంటివి ఈ వేసవి అమ్మకాలతో తమ ఇళ్లను ఎండ వేడిమి అధిగ మించేందుకు సిద్ధమయ్యేలా చేసేందుకు తోడ్పడతాయి. శ్రేణి ఎయిర్ కండీషనర్లు, రూమ్ కూలర్లు, రిఫ్రిజి రేటర్లు పై 45శాతం వరకూ తగ్గింపును వినియోగదా రులు ఈ సమ్మర్ సేల్ లో భాగంగా పొందవచ్చు. క్రోమా ఇప్పుడు ఎయిర్ కండీషనర్లను ఎంచుకునేందుకు పరిచయం చేసింది. వినియోగదారులు 350కు పైగా ఏసీలు, 450కు పైగా రిఫ్రిజిరేటర్లను ఎక్స్చేంజ్, అప్గ్రేడ్ ప్రయోజనాలు, క్యాష్బ్యాక్ ఆఫర్లు, 18 నెలల ఈఎంఐ సిటీసీలు రూ.27,990 ల నుంచి ప్రారంభమైతే, రూమ్ కూలర్లు 5,990 రూపాయలు, క్రోమా ఫ్రాస్ట్ ఫ్రీ రిఫ్రిజిరేటర్లు 21,990 రూపాయలతో ప్రారంభమవుతాయి. ఈ సమ్మర్ సేల్ ప్రతి ఒక్కరూ ఎండ వేడిని అధిగమించేం దుకు తోడ్పడుతుంది. భారీ రిఫ్రిజిరేటర్లతో తమ ఇంటిని ఆధునీకరించాలనే వినియోగదారుల కోసం సైడ్ బై సైడ్ 630 లీటర్ కన్వర్టబల్ రిఫ్రిజిరేటర్లు రూ.64,990 ల ప్రారంభధరతో లభిస్తాయని సంస్థ పేర్కొంది.

ఈ ఏడాది లోటు వర్షపాతమే

- ఎల్‌నినో పరిస్థితులకు అవకాశాలు
- మే-జూన్‌లో ఏర్పడే ఛాన్స్
- వాతావరణ నిపుణుల అంచనా



న్యూఢిల్లీ : భారత్‌లో ఈ ఏడాది తక్కువ వర్షపాతాలు నమోదుకానున్నాయా? రైతన్నలకు కష్టకాలాన్ని మిగల్చనున్నదా? అంటే అవుననే సమాధానం వినబడుతున్నది. ఈ ఏడాది ఎన్‌నినో వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నదనీ, ఇది లోటు వర్షపాతానికి దారి తీయొచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ఇది ముఖ్యంగా రైతులకు ఆందోళన కలిగించే విషయమని విశ్లేషకులు చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులు తక్కువ వర్షపాతాన్ని, లానినో పరిస్థితులు అధిక వర్షాభావ పరిస్థిలను కల్పిస్తాయి. ఈ ఏడాది లానినో పరిస్థితులు దూరమవుతాయని ఈ ఏడాది ప్రారంభంలోనే ఐఎండీ వెల్లడించిన విషయం తెలిసిందే. ఫసిపిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న పరిస్థితులు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం కనిపిస్తున్నది. ఇలా మారుతున్న పరిస్థితుల వలన తేలికపాటి ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు ఈ ఏడాది కనిపిస్తున్నాయని వావరణ నిపుణులు తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు లానినో దిశగా ఉన్నా.. ఇప్పుడు పరిస్థితులు మారనున్నాయని చెప్పారు. ఈ ఏడాది మే-జులై లో ఎల్‌నినో వెనక్కి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు.

ఈ ఎల్‌నినో 2015-16 నాటి ఎల్‌నినో లాగా బలమైనదా? అన్నదానిపై రాబోయే కాలంలో కొన్ని సూచనలు అందుతాయని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ ప్రొఫెసర్ రఘు ముర్తుగుడ్డె తెలిపారు. "ఎల్‌నినో పరిస్థితి వేసవిలో ఏర్పడుతుంది. ఈ ఏడాది మనం లోటు వర్షపాతాన్ని చూసే అవకాశం చాలా ఎక్కువ" అని రఘు చెప్పారు. అయితే, ఎల్‌నినో పరిస్థితులను అంచనాకు అందవనే పేరున్నదని కూడా వాతావరణ నిపుణులు వెల్లడించడం గమనార్హం.